TRENDING సర్వేశ్వర శతకము – యధావాక్కుల అన్నమయ్య

Search...

అచ్చంగా తెలుగు
అంతర్జాల మాసపత్రిక











# అవును వాళ్లిద్దరూ అవాక్కయ్యారు!

0

BY అచ్చంగా తెలుగు ON MARCH 23, 2016 హాస్యవల్లరి

**అవును వాళ్లిద్దరూ అవాక్కయ్యారు!**

**– ప్రతాప వెంకట సుబ్బారాయుడు**

గంగాధరంగారు పురాణాలు ఆపోసన పట్టిన మహాపండితుడు, అంతేకాకుండా జోతీష్య, హస్తసాముద్రిక, వాస్తు శాస్త్రాల్లో పేరొందిన సిద్ధాంతి. ఎవరు ఏ సమస్యతో వచ్చినా వెంటనే సమాధానం చెప్పి మనసుకు సాంత్వన చేకూర్చుతాడు.

ఆయన ఆ వారం పత్రికకు పంపవలసిన, పాఠకులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెబుతుండగా భార్య శకుంతల శ్రద్ధగా, ఓపిగ్గా రాస్తోంది.

అప్పుడొచ్చాడు గుర్నాధం.

గుర్నాధం ఓ అనుమానప్పక్షి. తనకొచ్చేకలలు, అపశకునాలు, బల్లి, తొండపాటు, ఇత్యాది విషయాల మీద ఏ శంక కలిగినా వెంటనే ఆయన ముందు వాలిపోయి సందేహ నివృత్తి అదీ తన మనసుకి తృప్తి నిచ్చేలా వుంటే తప్ప అక్కడ్నుంచి కదలడు. అది ఆ భార్యభర్తలిద్దరికీ మామూలే. పైగా అతను భారీగా దక్షిణ కూడా ఇస్తాడు. అందువల్ల చేస్తున్న పనినాపి-

"ఏంటయ్యా గుర్నాధం, ఏవన్నా సందేహం మనసుని దొలిచేస్తోందా?"అడిగాడు గంగాధరంగారు.

"దైవాంశ సంభూతులు. తమరికి అన్నీ ముందే తెలిసిపోతాయి"అన్నాడు ఆయనపట్ల తన భక్తి ప్రపత్తులు మాటల్లో కనబరుస్తూ.

ఆయనోమారు భార్య వంక గర్వంగా చూసి "ఈసారి ఏవిటోయ్ నీ అనుమానం?" అని అడిగాడు.

"అయ్యా, మరి నేను కొంతకాలం క్రితం రెండు పనులనుకుని, అందులో ఒకటి నిర్విఘ్నంగా పూర్తయితే తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామికి మరొటి పూర్తయితే యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామికి జుత్తిస్తానని మొక్కుకున్నానండీ, ఇంతకాలం ఇంటి బాధ్యతలు, పని ఒత్తిళ్ల మధ్య వాటి ఊసే గుర్తురాలేదు"

"ఇప్పటికైనా గుర్తొచ్చిందిగా, వెళ్లి జుత్తిచ్చేసేయ్"

"ఇక్కడే నాదో అనుమానం అండీ..నేననుకున్న మొదటిపనికి శ్రీ వెంకటేశ్వరస్వామికి మొక్కుకున్నానో లేక యాదాద్రి లక్ష్మి నరసింహ

సరికొత్తగా...


MARCH 23, 2016 0
శ్రీ రామ కర్ణామృతం -4


MARCH 23, 2016 0
సర్వేశ్వర శతకము – యధావాక్కుల అన్నమయ్య


పుష్యమిత్ర – 2


MARCH 23, 2016 0
కార్టూన్లు – వాసం నాగరాజు


MARCH 23, 2016 0
నా పదములో ఒదిగినా భావమా

మీరు మెచ్చినవి ...


MAY 22, 2014 19
// అవాంఛితం //


MARCH 22, 2014 7
భైరవ కోన (జానపద నవల- మొదటి భాగం) – రచన :భావరాజు పద్మిని


APRIL 22, 2014 7
సిరివెన్నెల సిరా జల్లు – కరణం కళ్యాణ్ కృష్ణ కుమార్


MARCH 22, 2014 5
ఉగాది – రచన: చెరుకు రామమోహనరావు


APRIL 22, 2014 5
చిత్రకళకు 'ఉదయ్' వర్ణాలు – భావరాజు పద్మిని.

FACEBOOK

స్వామికి మొక్కుకున్నానో గుర్తులేదండి, అలాగే రెండో పనికీనూ."అన్నాడూ బుర్ర గోక్కుంటూ.

"దాందేముంది? మొదట తిరుపతో లేక యాదాద్రో వెళ్ళు. జుత్తు ఇచ్చేయ్"

"అలాగెలాగండీ..మొదటి పనికి ఎవరికి జుత్తిస్తానన్నానో ఆళ్లకే ఇవ్వాలి కదండీ, తర్వాతే కదా రెండో దేవుడికి. లేదంటే వాళ్లకి కోపంరాదటండీ"

భగవంతుడికి భక్తుడంటే ప్రాణమని ఎలా చేసినా ఫర్వాలేదని కొన్ని పురాణ ఉదాహరణలు చెప్పాడు. వినలేదు. నయానా భయానా నచ్చ చెప్పాడు అయినా 'ససేమిరా' అన్నాడు.

గుర్నాధం విసిగిపోయాడు. భర్త పరిస్థితికి మొట్టమొదటిసారి శకుంతలకి జాలేసింది.

ఇహ గుర్నాధాన్ని కోపంతో కసురుకుందా మనుకుంటుండగా, తళుక్కున మనసులో ఒక పరిష్కారం మెదిలింది.

"పోనీ ఒక పనిచెయ్, ముందు తిరుపతో, యాదాద్రో వెళ్లి సగం గుండు కొట్టించుకో, తర్వాత మిగతాది గీకించేయ్"అన్నాడాయన.

గుర్నాధం కళ్లలో మెరుపులు.."సామీ మీరు సామాన్యులు కాదు. ఏం చెప్పారండీ"అంటూ బయటకి పరుగు తీశాడు.

ఆయన భార్య వంక "చూశావా, అతగాణ్ని నేనెలా సంతృప్తి పరచానో' అన్నట్టు అతిశయంతో చూశాడు.

ఆవిడ కూడా మెచ్చుకోలుగా చూసి" అయ్యో, దక్షిణ ఇవ్వకుండా బయటకి పరుగు తీశాడు" అంది బాధగా.

"అతనెక్కడికి పోతాడూ..సంతృప్తి పొందిన మనసు భూరి దక్షిణ ఇవ్వకుండా ఉంటుందా"అన్నాడు.

మళ్లీ అంతలోనే గుర్నాధం వెళ్లినంత వేగంగానూ వచ్చి "అవునూ, తల నీలాలిస్తానని మొక్కుకోవడమంటే మొత్తం తల జుత్తివ్వడం కదండీ. మరి సగం ఒక చోట, ఇంకో సగం మరో చోటా ఇస్తే దేవుడికి కోపం రాదటండీ"అన్నాడు లెంపలేసుకుంటూ.

అది విని ఆ భార్యభర్తలిద్దరూ అవాక్కయ్యారు.

***

**అభిప్రాయాలు**

0 అభిప్రాయాలు

**0 Comments** Sort by Oldest

Add a comment...

Facebook Comments Plugin

Powered by Facebook Comments

SHARE.

RELATED POSTS








అచ్చంగా తెలుగు
8,833 likes



Liked Share

TWITTER

Tweets by @AcchamgaTelugu


Acchamga Telugu @AcchamgaTe...
మీరు ఎన్నైనా చెప్పండి, నలుగుర్ని గుద్దందే మంచి డ్రైవర్ కాలేరు. నవ్వులు పూయించిన ప్రమదాల గురించి, ఈ ఉదయం...
fb.me/2t5hCjlc9
5h

Acchamga Telugu @AcchamgaTe...
fb.me/5rWOPkl1g
18h

Acchamga Telugu @AcchamgaTe...
భారతీయ సంగీతాన్ని ఆస్కార్ స్థాయిలో సమున్నతంగా నిలబెట్టిన సంగీత దర్శకుడు ఎ.ఆర్.రెహమాన్ గారి పాటలను ఈ ఉదయం...
fb.me/2mR39ONHM
22 Mar

Acchamga Telugu @AcchamgaTe...
సప్త బదరీ క్షేత్రాల గురించి మీకు తెలుసా? ఆయా ప్రాంతాలను, వాటి ప్రాముఖ్యతను చక్కగా వివరిస్తున్నారు కర్రానాగలక్ష్మి...
fb.me/4twVLk7nP

Embed View on Twitter




FEBRUARY 22, 2016 0

నవ్వులజల్లు



JANUARY 22, 2016 0

పేరయ్య పెళ్ళికొడుకాయనే....(కామెడీ కథ)




DECEMBER 21, 2015 0

కా(ఫీ)పీనాదోపాఖ్యానం

## LEAVE A REPLY

Your Comment

Your Name

Your Email

Your Website

POST COMMENT

### గత సంచికలు

Select Month

### హాస్యవల్లరి

MARCH 23, 2016 0
అవును వాళ్లిద్దరూ అవాక్కయ్యారు!

FEBRUARY 22, 2016 0
నవ్వులజల్లు

JANUARY 22, 2016 0
పేరయ్య పెళ్ళికొడుకాయనే....(కామెడీ కథ)

### వ్యక్తిత్వ వికాసం

FEBRUARY 22, 2016 0
మనోబలమే మహాబలం

JANUARY 22, 2016 0
కోరుకుంటే లక్ష్యాన్ని చేరుకుంటామా?

DECEMBER 21, 2015 0
వ్యక్తిత్వం-ఆశాజీవి-నిరాశాజీవి

NOVEMBER 23, 2015 0
మనసా నువ్వెక్కడ?

OCTOBER 22, 2015 0
జయాపజయాలకు మీరే బాధ్యులు

మా గురించి · రచనలకు విజ్ఞప్తి · ప్రకటనలకు సంప్రదించండి